క్లుప్తంగా

నేడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాక

పాలమూరు: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి బుధవారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రానున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టణంలోని సుదర్శన్ గార్డెన్‌లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హాజరుకానున్నారు.

సువార్త స్వస్థత మహాసభలు..

స్టేషన్ మహబూబ్‌నగర్: ఇమ్మానుయేల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో బుధవారం నుంచి 10వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని ఎంబీసీ మైదానంలో సువార్త స్వస్థత మహాసభలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పాస్టర్ బి.జెర్మియా మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం 6గంటలకు మహాసభలు ప్రారంభమవుతాయని, ముఖ్య ప్రసంగీకులుగా పాస్టర్ ఎస్.రాజశేఖర్, పాస్టర్ జాన్‌వెస్లీ హాజరవుతారని తెలిపారు. మహాసభల్లో క్రైస్తవ సోదరులు పాల్గొనాలని ఆయన కోరారు.

ఈపీఎస్ పెన్షనర్ల సమావేశం..

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆర్టీసీ, ఇతర ప్రభుత్వ రంగసంస్థల విశ్రాంత ఉద్యోగుల ఈపీఎస్ పెన్షనర్ల అత్యవసర సమావేశాన్ని బుధవారం ఉదయం 11 గంటలకు జిల్లాకేంద్రం పారిశ్రామికవాడలోని ఫోరం కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జాతీయ సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎ.రాజసింహుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈపీఎస్ పెన్షన్ పెంపుపై నెలకొన్న అయోమయ పరిస్థితి, కనీస పెన్షన్‌పై జాతీయ సంఘర్షణ సమితి ఉద్యమం తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థల విశ్రాంత ఉద్యోగులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

వైద్య శిబిరం..

జడ్చర్ల టౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక డిగ్రీ కళాశాల ఇండోర్ స్టేడియంలో బుధవారం క్యాన్సర్ స్క్రీనింగ్ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. శిబిరంలో మహిళలకు క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పరీక్షలు నిర్వహించి 4గంటల వరకు వైద్యసేవలు అందించనున్నట్లు ఆయన ప్రకటించారు. శిబిరాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపాలిటి కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరు కానున్నారు.

గార్డెన్‌ను సందర్శించిన ఫారెస్ట్ రేయింజ్ ఆఫీసర్లు



జడ్చర్ల టౌన్: స్థానిక డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని బొటానికల్ గార్డెన్‌ను రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ఫారెస్ట్ రేయింజ్ ఆఫీసర్ల బృందం మంగళవారం సందర్శించింది. క్షేత్ర పర్యటనను పురస్కరించుకుని వారు గార్డెన్‌ను సందర్శించగా, సమన్వయకర్త డాక్టర్ సదాశివయ్య అవగాహన కల్పించారు. గార్డెన్‌లోని మొక్కల గురించి వివరించారు. నెట్ హౌస్‌లో పెంచుతున్న జాతులను చూయించారు. స్టేట్ హెర్బేరియంను సందర్శించి అక్కడి నమూనాలను వారు పరిశీలించారు. రీసెర్చ్‌ల్యాబ్‌లో భద్రపరిచిన పాములను గురించి తెలిపారు. సందర్శనకు వచ్చిన బృందానికి ఫారెస్ట్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ అంజనేయులు సారథ్యం వహించగా, పరిశోధక విద్యార్థులు రామకృష్ణ, శంకర్, ఉదయ్, ఉమాదేవిలు వారికి గైడ్ చేశారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



అడ్డాకుల: మండల కేంద్రంలోని యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. టోర్నీలో పెద్దమందడి మండలంలోని అమ్మపల్లి, అడ్డాకుల జట్లు ఫైనల్లో తలపడగా, అడ్డాకుల జట్టు విజేతగా నిలిచింది. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ అడ్డాకుల జట్టుకు రూ.20వేలు, అమ్మపల్లి జట్టుకు రూ.10వేల నగదును అందజేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఖాజామైనొద్దీన్ విజేతలకు షీల్డ్‌లను బహుకరించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ క్రీడలతో స్నేహాభావం పెంపొందుతాయని తెలిపారు. గ్రామీణ యువకులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు టీసీ శ్రీనివాస్, రాధాకృష్ణారెడ్డి, నరోత్తంరెడ్డి, షఫీ అహ్మద్, బాలరాజు, ఖాజామైనొద్దీన్, రాములు, హన్మంతు, మన్నెం తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ కార్యకర్తల నినాదాలు..



దేవరకద్రలో రంగులు చల్లుకున్న యువకులు



మిడ్జిల్‌లో హోలీ ఆడుతున్న చిన్నారులు..



మహబూబ్‌నగర్ మండలం ధర్మాపూర్‌లో..

ఊరువాడా.. రంగులమయం

చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఆనందోత్సాహాలతో నిర్వహించే పండుగ హోలీ. మంగళవారం హోలీని పురస్కరించుకొని ఉదయం నుంచే జిల్లా వ్యాప్తంగా పల్లెలు, పట్టణాల్లో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నా, పెద్ద అన్న తేడా లేకుండా కేరింతలు కొడుతూ.. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ తమ ఆనందాలను వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల యువత బైక్‌లపై ర్యాలీలు నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు హోలీ వేడుకల్లో పాల్గొని ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పాత గ్రంథాలయం వద్ద ఉన్న హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బ్యాండ్ మేళాతో క్లాక్‌టవర్ చౌరస్తా వరకు వెళ్లి సంబరాలు చేశారు. జడ్చర్లలో హిందూ వాహిని ఆధ్వర్యంలో ముఖ్యకూడళ్ల తిరుగుతూ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఎం.చంద్రశేఖర్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లాలోని వివిధ పట్టణాలు, గ్రామాల్లో వివిధ సంఘాలు, యువకుల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.

– సాక్షి, నెట్‌వర్క్



నవాబుపేటలో చిన్నారులు..



గండీడ్‌లో..



జిల్లా కేంద్రంలో రంగులు చల్లి నృత్యాలు చేస్తున్న యువకులు



రంగులతో చిన్నారి



న్యూ బాలాజీనగర్‌లో..



సుభాష్‌నగర్‌లో..



కాకుంట్లలో..



జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డలో..



యువతుల కేరింత..



జడ్చర్లలో హిందూవాహిని ఆధ్వర్యంలో..



కోయిలకొండ మండలం పారుపల్లిలో..



రాజాపూర్ మండలం తిర్మలాపూర్‌లో..



మూసాపేటలో హోలీ ఆడుతున్న మహిళలు



జిల్లా కేంద్రంలో వేడుకలను పర్యవేక్షిస్తున్న ఎస్పీ నరసింహా



హన్వాడలో హోలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు



చిన్నచింతకుంట మండలం అప్పంపల్లిలో..



భూత్పూర్ మున్సిపాలిటీలోని అమిస్తాపూర్‌లో..



రంగులు రుద్దుకుంటున్న మహిళలు



రంగులు చల్లుకుంటున్న యువతులు



జిల్లా కేంద్రంలో డ్యాన్స్ చేస్తూ..



మహమ్మదాబాద్ మండలం జూలపల్లిలో..

బసవేశ్వర ఆలయంలో రథోత్సవం



ఆదిబసవేశ్వర ఆలయంలో రథం లాగుతున్న భక్తులు

నవాబుపేట: మండలంలోని ఆది బసవేశ్వర ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల ప్రజలు ఉత్సాహంగా రథాన్ని లాగారు. అనంతరం బసవేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. పూజారి శ్రీశైలం, రాజలింగం ప్రత్యేక పూజలు చేశారు.

నేడు జిల్లా స్థాయి భజన పోటీలు..

ఆది బసవేశ్వర ఆలయ ఉత్సవాల్లో భాగంగా ఎంజీఆర్ అసోసియేషన్, టీటీడీ పాలకవర్గం సభ్యుడు మన్నె జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి, మండల స్థాయి భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రవి, ప్రతాప్, జంగయ్య తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి రూ.10,016లు, ద్వితీయ రూ.8,016, తృతీయ రూ.6,,016, నాల్గవ రూ.5,016, ఐదవ రూ.4,016, ఆరవ బహుమతి రూ.3,016లు అందించనున్నట్లు తెలిపారు. అలాగే మండల స్థాయిలో మొదటి బహుమతి రూ.5,016, ద్వితీయ రూ.4,016లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు 8555958599 ఫోన్‌నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

వైభవంగా భద్రకాళీ, వీరభద్రస్వామి కల్యాణం

చిన్నచింతకుంట: మండలంలోని కురుమూర్తి సమీపంలో వెలసిన వీర భద్రకాళీ మఠం పదో వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం భద్రకాళీ వీర భద్రేశ్వర స్వామి కల్యాణోత్సవం భద్రనందా స్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు పట్టువస్త్రాలు ధరింపజేసి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణం కనులపండుగగా చేశారు. ఉత్సవానికి మండలంలోని వివిధ గ్రామాల భక్తులు హాజరై తిలకించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

కోయిల్‌కొండ: మండల కేంద్రంలోని శ్రీఆదిఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు రాఘవేందర్ రావు తెలిపారు. అదేవిధంగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తులతో చేయించినట్లు తెలిపారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించినట్లు వివరించారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న సభ్యులు

అడ్డాకుల: ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ధ్యాన ఉస్మానియా ఫౌండేషన్ సభ్యులు లావణ్య, సాంబశివరావు అన్నారు. మూసాపేట మండలం నిజాలాపూర్‌లో నిర్మించిన ధ్యాన, ధర్మ ఆశ్రమం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ధ్యాన ఉస్మానియా ఫౌండర్ రాము మాస్టర్ ఆధ్వర్యంలో మంగళవారం ఫౌండేషన్ సభ్యులు మండల కేంద్రంలో ప్రచారం చేపట్టారు. ధ్యానం వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ ధ్యానం అవర్చుకోవాలని, మానసిక ప్రశాంతత కలుగుందని తెలిపారు. ఈనెల 9న ధ్యాన, ధర్మ ఆశ్రమం ప్రారంభోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు ధనలక్ష్మి, కిరణ్‌కుమారి, చిరు ప్రశాంత్, చందన, వెంకటేష్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం



రాజాపూర్: అన్నిదానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని బీఆర్ఎస్ మండల నాయకుడు నరహరి పేర్కొన్నారు. మంగళవారం మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొప్పెరి బచ్చిరెడ్డి జన్మదినం సందర్భంగా సత్యేశ్వర ఆశ్రమంలో అనాథలకు అన్నదానం చేశారు. బర్త్‌డే, ఈవెంట్లకు లక్షలు ఖర్చు చేసే బదులు అనాథలకు అన్నదానం, సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మల్లేష్‌గౌడ్, నాయకులు సత్యయ్య, గణేష్‌గౌడ్, అచ్చయ్య, వెంకట్‌రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.